క్లుప్తంగా

నేడు మినీ జాబ్‌మేళా

రెబ్బెన: మండల కేంద్రంలోని రెబ్బెన ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో బుధవారం ఉదయం 10గంటలకు జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ తెలిపారు. మేళాలో ఎంఎస్ఎన్ ల్యాబ్స్, ఫ్లిప్‌కార్ట్ కంపెనీలు పాల్గొంటాయన్నారు. ఎంఎస్ఎన్ ల్యాబ్స్‌లో 2021 -22, 2022 -23 సంవత్సరాల్లో 55శాతం మార్కులతో ఇంటర్ పాసైన ఎంపీసీ, బైపీసీ విద్యార్థులు, ఫ్లిప్‌కార్ట్‌లో ఏదేనీ డిగ్రీ పూర్తి చేసిన వారికి ఉద్యోగాలున్నాయని పేర్కొన్నారు.

కనకదుర్గాదేవికి పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

రెబ్బెన: మండలంలోని ఇందిరానగర్‌లో గల కనకదుర్గాదేవి, స్వయంభూ మహంకాళి ఆలయంలో మంగళవారం భక్తులు శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఒడిబియ్యం పోసి నైవేద్యాలు సమర్పించి వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. భక్తులకు ఆలయ పూజారి దేవార వినోద్ తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మోడెం తిరుపతిగౌడ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పబ్లిక్ టాయిలెట్ నిర్మించండి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రానికి వివిధ మండలాలకు చెందిన ప్రజలు పనుల నిమిత్తం వస్తుంటారని, పట్టణంలో పబ్లిక్ టాయిలెట్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తిక్ అన్నారు. పబ్లిక్ టాయిలెట్‌ల నిర్మాణం చేపట్టాలని మంగళవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. నాయకులు దుర్గం రాజ్ కుమార్, నిఖిల్ ఉన్నారు.

నౌగాం బస్తీలో 'మేరా మిట్టీ - మేరా దేశ్'

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలోని నౌగాంబస్తీలో భారతీయ జనతా పార్టీ శక్తి కేంద్రం ఇన్‌చార్జి వి.రమేశ్ ఆధ్వర్యంలో మేరా మిట్టీ -మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాతీయ జెండా పట్టుకుని ఇంటింటికి తిరుగుతూ మట్టి సేకరించారు.

బీటీరోడ్డు నిర్మాణానికి నిధులు

కౌటాల: మండలంలోని మొగడ్‌దగడ్ గ్రామం నుంచి వైగాం వరకు ఉన్న రోడ్డును ఆర్‌అండ్‌బీ ఈఈ రాజ్‌కుమార్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మొగడ్‌దగడ్ గ్రామం నుంచి వైగాం గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ. 1.95 లక్షల నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. మూడు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు వేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఆర్‌అండ్‌బీ ఏఈ లక్ష్మీనారాయణ, పంచాయతీరాజ్ ఏఈలు ఆత్మరాం, మక్బుల్‌హుస్సెన్, ఎంపీటీసీ బొమ్మకంటి మనీష్, నాయకులు పాల్గొన్నారు.

జీవో 317 రద్దు చేయాలని నిరసన



నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

వాంకిడి: జీవో 317తో స్థానికత కోల్పోతున్నామని మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మంగళవారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్లకార్డులతో నిరసనలు తెలిపారు. ఖమాన యూపీఎస్, నార్లాపూర్, బంబార ఎంపీయూపీఎస్ పాఠశాలల్లో ఇతర జిల్లాల నుంచి వచ్చి విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు 317జీవో రద్దు చేయాలని డిమాండ్ చేశారు.
కౌటాల: 317 జీవోను వెంటనే సవరించాలని మండలంలోని గురుడుపేట గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. స్థానిక జిల్లాలకు ఉపాధ్యాయులను పంపేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సేంద్రియ సాగుతో లాభాలు

జైనూర్: సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న పండ్ల తోటలతో లాభాలు పొందవచ్చని డీహెచ్‌వో నదీం అన్నారు. మండలంలోని జామిని గ్రామంలో సేంద్రియ విధానంలో సాగు చేస్తున్న పండ్ల తోటలను మంగళవారం సందర్శించారు. రైతులకు సూచనలు చేశారు.


కెరమెరి: గోయగాం ఉన్నత పాఠశాలలో..


రెబ్బెన: లేతన్‌గూడ పాఠశాలలో..


చింతలమానెపల్లి: కర్జెల్లిలో పాఠాలు బోధిస్తున్న విద్యార్థిని


దహెగాం: కేజీబీవీలో..



ఆసిఫాబాద్: శిశుమందిర్‌లో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆచార్య బృందం


కౌటాల: గుండాయిపేట జెడ్పీ పాఠశాలలో..

ఉపాధ్యాయులకు వందనం

జిల్లాలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పాఠశాలల్లో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో సంఘ భవనాల్లో ఉపాధ్యాయులను సన్మానించారు. కాగజ్‌నగర్‌లో సీనియర్ సిటిజన్స్ సంఘం ఆధ్వర్యంలో, జిల్లాకేంద్రంలోని బ్రాహ్మణవాడలో పాండురంగ భజనా మండలి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. - సాక్షి నెట్‌వర్క్


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పాండురంగ భజనా మండలి సభ్యులు


బెజ్జూర్: ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు


కాగజ్‌నగర్‌టౌన్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సీనియర్ సిటిజన్ సభ్యులు


కౌటాల: టీచర్స్ డే ఆకృతిలో కూర్చున్న విద్యార్థులు


ఆసిఫాబాద్: విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో..

11 నుంచి అంగన్‌వాడీల సమ్మె


సమ్మె నోటీసు అందజేస్తున్న అంగన్‌వాడీలు

కెరమెరి: మండల కేంద్రాల్లో ఈ నెల 11 నుంచి సమ్మె చేయనున్నట్లు అంగన్‌వాడీలు తెలిపారు. ఈమేరకు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది అనసూయకు సమ్మె నోటీసు అందించారు. వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలన్నారు. అంగన్‌వాడీలు గుణసుందరి, అనసూయ, అనిత, అయ్యాబాయి ఉన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లాకు ఎగువ ఉన్న ప్రాంతాల్లో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని వట్టివాగు ప్రాజెక్టు దిగువన ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఈ షేక్ జానీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున ప్రాజెక్టులోకి నీరు భారీగా చేరే అవకాశం ఉందన్నారు. ఖైరిగుడ, పాడిబండ, చిర్రకుంట, చిలాటిగుడ, గొడవల్లి, రాజూర పట్టణంలోని బ్రాహ్మణవాడ, రావులవాడ, మేకలవాడ, ప్రాంతాల ప్రజలు అత్యవసరమైతే తప్పా ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సూచించారు.

రెండు రోజులపాటు భారీ వర్షాలు

సిర్పూర్(టి): భారత వాతావరణ శాఖ, వాతావరణ కేంద్రం, హైదరాబాద్ వారి సూచన ప్రకారం ఈనెల 7 వరకు భారీ వర్షాలు ఉన్నట్లు తహసీల్దార్ లలిత తెలిపారు. మండలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసరమైతే తప్పా మండల ప్రజలు బయటకు రాకూడదని సూచించారు.

'సీఎం మాట నిలబెట్టుకోవాలి'

ఆసిఫాబాద్‌అర్బన్: నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దివాకర్, ఉపేందర్‌లు డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చాలని కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరసనలు మంగళవారం 6వ రోజుకు చేరింది. జిల్లా అధ్యక్షుడు దివాకర్, నాయకులు చిరంజీవి, ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు మధుకర్, సదాలక్ష్మి, సదానందం, సాయి, వెంకటేష్, శ్రీదేవి, సౌందర్య, సులోచన, చామంతి, జ్ఞానేశ్వరి, మాయ, లక్ష్మి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.


దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న నాయకులు

ఒర్రెపై బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడో..?

బెజ్జూర్: బెజ్జూర్‌కు వచ్చే మార్గంలో గల ఒర్రెపై బ్రిడ్జి నిర్మిస్తానని ఎమ్మెల్యే ఇచ్చిన హామీ నీటిమూటలైందని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సిడాం గణపతి అన్నారు. మంగళవారం ఒర్రె ప్రాంతాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా సోమిని నుంచి బెజ్జూర్‌కు వచ్చే మార్గంలో గల ఒర్రె నిండుకుండలా ప్రవహిస్తుందన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆరు నెలల్లో బ్రిడ్జి నిర్మించకపోతే ఓట్లు అడగనన్న ఎమ్మెల్యే కోనప్ప ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. పార్టీ మండల అధ్యక్షుడు కుష్ణపెల్లి, ఎంపీటీసీ ఆత్రం సాయి, పోతపల్లి మాజీ సర్పంచ్ రమేశ్, శేఖర్ తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న బీఎస్పీ కార్యదర్శి సిడాం గణపతి

అంగన్‌వాడీ కేంద్రంలో కిశోరామృతం పంపిణీ

దహెగాం: మండలంలోని అమరగొండ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం యుక్తవయస్సు బాలికలకు సర్పంచ్ అమృత కిశోరామృతం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు స్రవంతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.
కెరమెరి: స్త్రీలు, కిశోరబాలికలు రక్తహీనతతో బాధపడకుండా ముందస్తుగా చక్కటి పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కుమారి అన్నారు. మంగళవారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రం 4లో నిర్వహించిన కిశోరామృతం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కిశోరబాలికలకు కిషోరామృతం అందించారు. కార్యకర్తలు అనిత, ఆయా వందన ఉన్నారు.
ఆసిఫాబాద్‌రూరల్: మండలంలోని చిర్రకుంట, పాడిబండ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో కిశోర బాలికలకు కిశోరామృతం ప్యాకెట్లను మంగళవారం సీడీపీవో సాధియా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సోంబాయి, సర్పంచ్ దినకర్, అంగన్‌వాడీ టీచర్లు సునీత, సరోజ, రాజేశ్వరి, లక్ష్మి, పార్వతి తదితరులు ఉన్నారు.


దహెగాం: పంపిణీ చేస్తున్న అమృత

ప్రజాసమస్యలు పరిష్కరించాలి

దహెగాం: ప్రజాసమస్యలు పరిష్కరించాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.ఎస్. ఆశాలత డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని హత్తిని గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని ఆరోపించారు. ఉపాధిహామీ కూలీలకు పనికి తగిన కూలి చెల్లించడం లేదన్నారు. సర్వేలో సంఘం జిల్లా నాయకులు రజిత, కమల, లక్ష్మి, మమత, వీణ, సుచిత్ర, శోభ, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

కొనసాగుతున్న సమగ్రశిక్ష ఉద్యోగుల సమ్మె

ఆసిఫాబాద్‌రూరల్: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమగ్రశిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె మంగళవారం జిల్లా కేంద్రంలో కొనసాగింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. సంఘం అధ్యక్షురాలు విజయలక్ష్మి, కోశాధికారి నగేశ్, నాయకులు సంతోష్, రమేశ్, మోహన్, సందీప్, మహేశ్, సంతోష్, రవి తదితరులు ఉన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల భిక్షాటన


భిక్షాటన చేస్తున్న కార్మికులు

కెరమెరి: సమస్యల పరిష్కారం కోసం మంగళవారం మిషన్ భగీరథ కార్మికులు మండల కేంద్రంలో భిక్షాటన చేశారు. తమ సమస్యల పరిష్కారంలో యాజమాన్యం విఫలమైందన్నారు. గడిచిన ఐదు నెలలుగా వేతనాలు అందించడం లేదని, ప్రశ్నించిన వారిని వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. సీఐటీయూ మండల కార్యదర్శి కూటికల ఆనంద్‌రావు, కార్మికులు షర్ఫు, బుట్టయ్య, చరణ్, ప్రేమ్, విఠల్ తదితరులు ఉన్నారు.

ఉరుస్తున్న పీహెచ్‌సీ పైకప్పు


ఉరుస్తున్న పీహెచ్‌సీ స్లాబ్

దహెగాం: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం శిథిలావస్థకు చేరింది. వర్షాలకు పైకప్పు స్లాబ్ ఉరుస్తుండడంతో రోగులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. నూతన భవనం నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని, వెంటనే పనులు పూర్తిచేసి కొత్త భవనంలోకి పీహెచ్‌సీ మార్చాలని మండలవాసులు కోరుతున్నారు. శిథిల భవనంలో విధులు నిర్వహించాలంటే భయాందోళన చెందుతున్నామని వైద్య సిబ్బంది వాపోతున్నారు.

అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

కౌటాల: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరించాలని కోరుతూ మంగళవారం కౌటాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని కాంట్రాక్ట్ అధ్యాపకులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. అంతకుముందు కళాశాలలో ప్రిన్సిపాల్ స్వరూపకు వినతిపత్రం అందించారు. కాంట్రాక్ట్ అధ్యాపకులు ఆంజనేయులు, రాము, రవీందర్, రజిత, రాందాస్, మోతిలాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు ఎంఐఎం నేతల మద్దతు

కాగజ్‌నగర్‌టౌన్: డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర జేఏసీ కమిటీ పిలుపు మేరకు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది స్థానిక బల్దియా కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ ముబీన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మద్దతు తెలిపారు. అబ్దుల్ ముబీన్ మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో అవుట్ సోర్సింగ్ సిబ్బందిగా సేవలు అందిస్తున్న వర్కర్లను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.


మద్దతు తెలుపుతున్న ఎంఐఎం నేతలు

ఆర్మీకి ముగ్గురి ఎంపిక

కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్ పట్టణం సర్కిల్ కాలనీలో గల ముత్తు బాక్సింగ్ క్లబ్ నుంచి ముగ్గురు యువకులు ఆర్మీకి ఎంపికైనట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బాక్సింగ్ కోచ్ మధురై శేఖర్ మాస్టర్ మంగళవారం తెలిపారు. మండలంలోని కోసిని గ్రామానికి చెందిన వడాయి శివానంద్, సిర్పూర్(టి) మండలం చింతపల్లి గ్రామానికి చెందిన జర్పుల అభిలాష్‌లు అగ్నివీర్‌కు ఎంపిక కాగా, కాగజ్‌నగర్ ఓల్డ్ కాలనీకి చెందిన ప్రీతి బీఎస్ఎఫ్‌కు ఎంపికై నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాక్సింగ్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షుడు నివాస్ గౌడ్, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.మధు, ట్రెజరర్, ఎక్స్ సర్వీస్‌మెన్ రమాకాంత్ యాదవ్, ఉపాధ్యక్షుడు ఎంఏ వసీం, జయేందర్, కౌన్సిలర్ లలిత్, మనోహర్ బలహోత్ర, హెడ్‌కోచ్ సాయి, వినయ్, కరణ్, సంజయ్, వంశీ, శశాంక్, బన్నీ, విక్రమ్, సుజాత తదితరులు పాల్గొన్నారు.


ఎంపికైన యువకులతో కోచ్, క్లబ్ సభ్యులు

పీహెచ్‌సీ ఎదుట ఆశ కార్యకర్తల నిరసన

కాగజ్‌నగర్‌టౌన్: తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా ఆశా వర్కర్లు పట్టణంలోని నౌగాం బస్తి, సరిసిల్క్ ఎల్లాగౌడ్‌తోట సీహెచ్‌సీలలో మంగళవారం ధర్నా చేపట్టారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మ మాట్లాడుతూ డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 11న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.
కౌటాల: ఆశ వర్కర్లకు పారితోషికాలను ప్రభుత్వం రూ.18 వేలకు పెంచి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కౌటాల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈమేరకు వైద్యురాలు నవతకు వినతిపత్రం అందించారు. మోగ్రా, అర్చన, కాంత, నవీన, సునీత పాల్గొన్నారు.
పెంచికల్‌పేట్: ఆశ కార్యకర్తలు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అంతకు ముందు వైద్యాధికారి నేహాకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఆశాలు శ్రీలత, లక్ష్మి, రాజేశ్వరి, శిరీష, విజయ, సుజాత, అనసూర్య, సరోజన, శకుంతల, పద్మ తదితరులు పాల్గొన్నారు.


కౌటాల: ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లు

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు


అవార్డు అందుకుంటున్న ఆత్రం మోతిరాం


అవార్డు అందుకుంటున్న హెచ్‌ఎం కర్ను

కెరమెరి/జైనూర్: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అందజేసిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు కెరమెరి మండలంలోని తొమ్మిది మంది ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. ఐటీడీఏ ఉట్నూర్‌లో పీవో చాహత్ బాజ్‌పాయ్, ఏటీడీవో పురుషోత్తంలు ప్రశంసా పత్రాలు అందజేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కొలాం కొఠారి పాఠశాల హెచ్‌ఎం సిడాం కర్ను, జోడేఘాట్ శాటిలైట్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆత్రం మోతిరాంలు, జైనూర్ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మండాడి సోనేరావులు అవార్డులు అందుకున్నారు. డీడీ దిలీప్‌కుమార్ ఉన్నారు.